New Syllabus of General Telugu – 2023-24
UG Major programmes

ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION

Programme: General Telugu
(1 & 2 Semesters)
**w.e.f. AY 2023-24**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.
బి.ఏ, బి. ఎస్. సి., బి. కాం. తదితర ప్రోగ్రాములు (నాలుగు సంవత్సరాల వ్యవధి)
సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2023 -24 విద్యా సంవత్సరం నుంచి అమలు
General Telugu - సాధారణ తెలుగు

**COURSE STRUCTURE**

| Semester | Course Number | Course Name | No. of Hrs/Week | No. of Credits |
|---|---|---|---|---|
| Semester-I | 1 | Sahiti Sourabham | 4 | 3 |
| Semester-II | 2 | Srujanaatmaka Rachana | 4 | 3 |

| Semester | Course Number | Course Name | No. of Hrs/Week | No. of Credits |
|---|---|---|---|---|
| Semester-I | 1 | సాహితీ సౌరభం | 4 | 3 |
| Semester-II | 2 | సృజనాత్మక రచన | 4 | 3 |

## SEMESTER-I

## COURSE 1: సాహితీ సౌరభం

Theory Credits:3 4 hrs/week

- **అధ్యయన లక్ష్యాలు**

యూనిట్ల సంఖ్య 5

పీరియడ్ల సంఖ్య: 60

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తించడం

ఆదికవి నన్నయ కాలంనాటి భాషా, సంస్కృతులను పరిచయం చేయడం

2. జాషువా కాలంనాటి మతపరిస్థితులు, గబ్బిలం కావ్య విశేషాలు తెలియజేయడం ద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందింపజేయడం

3. సంపన్న కుటుంబాలలోని పరిస్థితులు, ప్రేమ, పరువు వంటివి మనిషిని ఎలా నడిపిస్తాయో అవగాహన కల్పించడం

4. జమీందారీ వ్యవస్థ ఎలా బీటలు వారుతుందో, మన సమాజంలో పెట్టుబడిదారీ బీజాలు ఎలా నాటుకున్నాయో అర్థం చేసుకోవడంతో పాటు మన పల్లెటూళ్లు, మానవ సంబంధాలు, ఆస్తి అంతస్తులు వికృత రూపంలో ఎలా సాక్షాత్కరిస్తాయో తెలియజేయడం

5. జీవిత చరిత్ర ప్రక్రియను, దాని విశిష్టతను పరిచయం చేయడం

6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం

వ్యాకరణాంశాల ద్వారా భాషాసామర్థ్యాన్ని పెంపొందింపజేయడం

### పాఠ్య ప్రణాళిక

**యూనిట్ -I (ప్రాచీన కవిత్వం)**

రాజనీతి – నన్నయ్య - ఆంధ్ర మహాభారతం – సభాపర్వం – ప్రథమాశ్వాసం (26-57 పద్యాలు)

- నన్నయ్య - కవి పరిచయం
- రాజనీతి - పాఠ్యాంశ ఇతివృత్తం
- ప్రజాపాలన – నాడు, నేడు
- రాజనీతి పాఠ్యాంశ సందేశం

**యూనిట్ -II (ఆధునిక కవిత్వం)**

గబ్బిలం - జాషువా - ప్రథమ భాగం (1-40 పద్యాల వరకు)

- గుర్రం జాషువా – కవి పరిచయం, కవితా శైలి
- గబ్బిలం పాఠ్యాంశ ఇతివృత్తం
- కావ్య రచనా నేపథ్యం
- పాఠ్యాంశ సందేశం

**యూనిట్ -III (కథానిక)**

అలరాస పుట్టిళ్ళు – కళ్యాణ సుందరీ జగన్నాథ్

- రచయిత్రి పరిచయం
- కథాంశం
- కథా నేపథ్యం, సందేశం
- పాత్ర చిత్రణ

**యూనిట్ -IV (నవల)**

అసమర్థుని జీవయాత్ర - గోపీచంద్

- గోపీచంద్ – రచయిత పరిచయం
- నవల ఇతివృత్తం, పాత్ర చిత్రణ
- నవల నేపథ్యం
- నవలా సందేశం

**యూనిట్ -V (జీవిత చరిత్ర)**

మూడు వాఙ్మయ శిఖరాలు - తిరుమల రామచంద్ర

- తిరుమల రామచంద్ర – కవిపరిచయం
- వేటూరి ప్రభాకర శాస్త్రి
- నిడదవోలు వేంకట రావు
- మానవల్లి రామకృష్ణ కవి

**వ్యాకరణం**

సంధులు: అత్వ, ఇత్వ, ఉత్వ, త్రిక, సరళాదేశ, గసడదవాదేశ, ద్విరుక్త టకార, సవర్ణ దీర్ఘ, గుణ, యణాదేశ, వృద్ధి సంధులు.

సమాసాలు: అవ్యయీభావ, తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి.

అర్థాలంకారాలు : ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, స్వభావోక్తి, అర్థాంతర న్యాస, అతిశయోక్తి, శ్లేష.

శబ్దాలంకారాలు: వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస, లాటానుప్రాస, అంత్యానుప్రాస

వృత్తాలు: ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము

జాతులు : కందం, ద్విపద

ఉపజాతులు : ఆటవెలది, తేటగీతి, సీసం

ముత్యాలసరాలు

- **ఆధార గ్రంథాలు:**

1. శ్రీమదాంధ్ర మహాభారతము - సభాపర్వము- తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ
2. గబ్బిలం - జాషువా
3. అలరాస పుట్టిళ్లు - కళ్యాణ సుందరీ జగన్నాథ్
4. అసమర్థుని జీవయాత్ర - త్రిపురనేని గోపీచంద్
5. మూడు వాఙ్మయ శిఖరాలు - తిరుమల రామచంద్ర

- **సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:**

1. నన్నయ్య, తిక్కన, ఎఱ్ఱన మొదలైన ప్రసిద్ధ కవుల పాఠ్యాంశేతర పద్యాలను ఇచ్చి, విద్యార్థులచేత సమీక్షలు రాయించడం; ఆయా పద్యాల్లోని యతిప్రాసాది ఛందోవిశేషాలను గుర్తింపజేయడం.

2. విద్యార్థులచేత పాఠ్యాంశాలకు సంబంధించిన వ్యాసాలు రాయించడం (సెమినార్/అసైన్మెంట్)

3. ప్రాచీన పాఠ్యాంశాలలోని సమకాలీనతను గూర్చిన బృంద చర్చ, ప్రాచీన సాహిత్యాన్ని నేటి సామాజిక దృష్టితో పునర్మూల్యాంకనం చేయించడం.

4. చారిత్రిక, సాంస్కృతిక అంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

5. వ్యక్తిగత/బృంద ప్రాజెక్టులు చేయించడం.

- <u>అభ్యసన ఫలితాలు</u>

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. ఆదికవి నన్నయ కాలంనాటి భాషాసంస్కృతులను, ఇతిహాసకాలం నాటి రాజనీతి విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యాన్ని, రచనలు మెళకువలను గ్రహించగలరు.

2. జాషువా కాలంనాటి మతపరిస్థితులను, గబ్బిలం కావ్య విశేషాలను గ్రహిస్తారు. తెలుగు నుడికారం, సామెతలు, లోకోక్తులు మొదలైన భాషాంశాల పట్ల పరిజ్ఞానాన్ని పొందగలరు.

3. అలరాస పుట్టిల్లు కథా నేపథ్యాన్ని, సంపన్న కుటుంబాలలోని పరిస్థితులను, ప్రేమ, పరువు వంటివి మనిషిని ఎలా నడిపిస్తాయో అవగాహన చేసుకోవడంతో పాటు కథా రచన ఎలా చేయాలో తెలుసుకుంటారు.

4. అసమర్థుని జీవయాత్ర రచనలో అప్పటి మన పల్లెటూళ్ళు, మానవ సంబంధాలు, ఆస్తి అంతస్తులు వికృత రూపంలో ఎలా సాక్షాత్కరిస్తాయో, జమీందారీ వ్యవస్థ ఎలా బీటలు వారుతుందో, మన సమాజంలో పెట్టుబడిదారీ బీజాలు ఎలా నాటుకున్నాయో విద్యార్థి తెలుసుకుంటాడు. ఒక తరం జీవితాన్ని కళ్లకు కట్టే మనోవైజ్ఞానిక నవలగా పేరు పొందిన అసమర్థుని జీవయాత్ర విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది.

5. వేటూరి ప్రభాకర శాస్త్రి, నిడదవోలు వేంకటరావు, మానవల్లి రామకృష్ణ కవి వంటి ప్రముఖుల జీవిత చరిత్రలను తిరుమల రామచంద్ర ఎలా రాశారో అధ్యయనం చేయడంతోపాటు జీవిత చరిత్ర ప్రక్రియను ఎలా రచించాలో తెలుసుకుంటారు.

6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యం పెంపొందుతుంది.